నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023
MAHABUBABAD
పేజీలు : 12
PAGES


## రాష్ట్రంలో అన్ని వర్గాలకు లబ్ధి

- సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలకు సకల సౌకర్యాలు
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- కంబాలపల్లిలో పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

8



కంబాలపల్లిలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



డోర్నకల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఫ్లెక్సీకి పాలతో అభిషేకం చేస్తున్న మెప్మా ఆర్పీలు (ఫైల్)

# మెప్మా ఆర్పీల్లో వేతన సంబురం

### మరోసారి వేతనం పెంచిన రాష్ట్ర ప్రభుత్వం

- రూ.4వేల నుంచి రూ.6వేలు చేస్తూ ఇటీవల జీవో విడుదల
- హర్షం వ్యక్తం చేస్తున్న మెప్మా ఆర్పీలు
- జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 89 మందికి ప్రయోజనం
- సీఎం కేసీఆర్ తమ కష్టాన్ని గుర్తించారంటూ కృతజ్ఞతలు

పట్టణాల్లో పేదరిక నిర్మూలన కోసం కృషిచేస్తున్న మెప్మా ఆర్పీల వేతనాలను రాష్ట్ర సర్కారు ఇటీవల పెంచింది. 2019, జనవరిలో రూ.4వేలకు పెంచగా, తాజాగా మరో రూ.2వేలు పెంచి రూ.6వేలు చేస్తూ ఐదు రోజుల క్రితం జీవో విడుదల చేసింది. దీంతో జిల్లాలోని మున్సిపాలిటీలైన మహబూబాబాద్‌లో 52, తొర్రూరులో 16, మరిపెడలో 11, డోర్నకల్‌లో 10 మంది.. మొత్తం 89మందికి ప్రయోజనం చేకూరనుంది. పట్టణాల్లో బ్యాంకు లింకేజీ రుణాలు, స్ట్రీట్ వెండర్స్‌కు రుణాల మంజూరు, బుక్ కీపింగ్ వంటి పనులతోపాటు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న తమను సీఎం కేసీఆర్ గుర్తించి వేతనాలు పెంచినందుకు జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు చెబుతున్నారు.

- డోర్నకల్, అక్టోబర్ 1

2లో

## కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయం

- ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దు
- ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ ఎంపీ కవిత
- తెలంగాణ పథకాలు దేశంలో ఎక్కడా లేవు
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్
- నర్సింహులపేటలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం

8



పీహెచ్‌సీకి శంకుస్థాపన చేస్తున్న ఎంపీ కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్

## ఫేస్‌తో అటెండెన్స్

- ఇక పక్కాగా హాజరు లెక్క
- అందుబాటులోకి ఫేస్ రికగ్నైజ్ సిస్టం యాప్
- ఇందులోనే విద్యార్థుల హాజరు నమోదు
- ఒక్క క్లిక్‌తో ఆన్‌లైన్‌లో వివరాలు

- మధ్య పేజీలో



జిల్లా ప్లానింగ్ ఎంఐఎస్ బృందం ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో విద్యార్థుల నమోదును పరిశీలిస్తు సూచనలిస్తున్న ఏఎస్‌వో సంతోష్

కేసీఆర్ సర్కారు కృషి ఫలితం

# గిరిజన వర్సిటీ కల సాకారం

మధ్య పేజీలో

రాష్ట్ర విభజన హామీల్లో ఒక్కటైన గిరిజన విశ్వవిద్యాలయాన్ని ములుగులో ఏర్పాటుచేయాలని గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీఆర్ఎస్ పోరాటాలు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎన్నోమార్లు విన్నవించినా పట్టని మోదీ సర్కారు.. తీరా ఎన్నికలు సమీపించిన వేళ గిమ్మిక్కులు చేస్తూ తెలంగాణపై ఎక్కడలేని ప్రేమను చూపిస్తున్నది. మొదటినుంచి 'తెలంగాణ ఏర్పాటు'పై విషం కక్కుతున్న ప్రధాని.. జనం ఓట్ల కోసం సీట్ల కోసం ఎట్టకేలకు ట్రైబల్ యూనివర్సిటీపై ప్రకటన చేశారు. వర్సిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ములుగులో ఐదేళ్ల క్రితం స్థలం కేటాయించి కేంద్రానికి అప్పగించినా తాత్సారం చేస్తూ వచ్చింది తప్ప ఎలాంటి స్పందన లేకపోవడంపై రాష్ట్ర మంత్రులు, ఎంపీలు సమయం వచ్చినప్పుడుల్లా నిరసనలు తెలిపారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ పోరాట ఫలితంగా గిరిజనులకు ఉన్నత విద్య సాకారం కానుండడంపై ములుగు ఏజెన్సీలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

- ములుగు, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ)



2018లో గిరిజన యూనివర్సిటీ భూముల వివరాలను కేంద్ర బృందానికి తెలియజేస్తున్న అధికారులు (ఫైల్)

- ఎట్టకేలకు పదేళ్ల తర్వాత ప్రకటించిన ప్రధాని మోదీ
- మేడారం వనదేవతల పేరిట విశ్వవిద్యాలయం
- ఎన్నికల వేళ బీజేపీ గిమ్మిక్కు రాజకీయాలు
- ఇన్నేళ్లుగా పోరాడుతున్నా పట్టించుకోని కేంద్రం
- రూ.900 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన
- 335.04 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయింపు
- 2018 డిసెంబర్‌లోనే పూర్తయిన స్థల పరిశీలన
- జిల్లాకు కలికితురాయిగా ట్రైబల్ యూనివర్సిటీ
- ఏజెన్సీలో మిన్నంటిన సంబురం